జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మహనీయుల స్ఫూర్తితో ముందుకెళ్దాం

- త్యాగధనుల పోరాటాలతోనే స్వాతంత్ర్య సిద్ధి
- సమష్టి కృషితో అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం
- అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి
- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
- జాతీయ జెండా ఎగురవేత
- సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరణ
- స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీలకు సన్మానం
- ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు



కర్నూలు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటుచేసిన 79వ స్వాతంత్ర్య దిన వేడుకలకు మంత్రి టీజీ భరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జేసీ డాక్టర్ బి.నవ్య ఆయనకు స్వాగతం పలికారు. మంత్రి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి టీజీ భరత్ ప్రసంగించారు. త్యాగధనుల పోరాటాలతోనే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. సమష్టి కృషితో జిల్లాను రాష్ట్రంలో అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలుపుదామని ఆయన పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీజీ నేతృత్వంలో ఎందరో త్యాగధనులు అలుపెరుగని పోరాటాలు చేశారని, అమరులైన మహనీయులకు నా వినమ్ర జోహార్లు అర్పిస్తున్నానని అన్నారు. రాయలసీమ తొలి స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బ్రిటీషు వారిని ఎదిరించిన తెర్నేకల్ గ్రామ పోరాట యోధుడు ముతుకూరు గౌడప్ప, జాతీయ భావాలను ప్రేరేపించిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. వారందరినీ ఈ సందర్భంగా స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. నాటి దేశభక్తి చైతన్యానికి ప్రతిరూపంగా నిలిచి, మనతో జీవనం సాగిస్తూ మనమధ్యలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపు దామని అన్నారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న తలంపుతో ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని, అన్నిరంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య దినోత్సవ వేళ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో జిల్లాలో సాధించిన అభివృద్ధిని ఆయన వివరించారు. జిల్లాను అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ఇతర ప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు సాయుధ దళాలను పరిశీలించి, వారి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

మంత్రి జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను పలుకరించి, వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు ఆయన ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను పరిశీలించారు. కర్నూలు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


'మధ్యాహ్న భోజనం'పై హర్షం వ్యక్తం చేస్తూ 'థ్యాంక్యూ సీఎం సర్' ప్లకార్డులతో విద్యార్థినులు


వేడుకల్లో పోలీసు సిబ్బంది


గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి



డిజిటల్ క్లాస్ రూమ్..


నృత్యం చేస్తున్న విద్యార్థినులు




సన్మానిస్తున్న మంత్రి భరత్


అంగన్‌వాడీ కేంద్రం స్టాల్ పరిశీలన




ఆకట్టుకున్న శకటాలు

- విద్యా శాఖ శకటానికి ప్రథమ బహుమతి

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాటుచేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. విద్యాశాఖ శకటానికి ప్రథమ బహుమతికి ఎంపికకాగా, డీఆర్‌డీఏ శాఖ శకటానికి ద్వితీయ బహుమతి, గృహనిర్మాణ, డ్వామా శాఖలకు మూడో బహుమతి లభించింది. వివిధ శాఖల స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.







దేశ్ రంగీలా రంగీలా రే..

- అలరింపజేసిన బాలల సాంస్కృతిక ప్రదర్శనలు

కర్నూలు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీసు కవాతు మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. క్రిష్ణగిరి కేజీబీవీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినుల 'దేశ్ రంగీలా రంగీలా రే...' నృత్య ప్రదర్శనతో ఆకట్టు కుంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వేషధారణలతో బా లలు ఈనృత్య ప్రదర్శనలిచ్చారు. మంత్రి టీజీ భరత్, కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈసందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. మంత్రి టీజీ భరత్ తమ టీజీవీ గ్రూప్స్ సంస్థల నుంచి విద్యార్థులకు నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి రూ.25 వేలు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియన్ పాఠశాల విద్యార్థులకు, రెండో బహుమతి రూ.20 వేలు క్రిష్ణగిరి కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు, మూడో బహుమతి రూ.15వేలు సిస్టర్ స్టానిస్లాస్ పాఠశాల విద్యార్థులకు, నాలుగో బహుమతి రూ.10 వేలు దిన్నెదేవరపాడు అంబేద్కర్ గురుకులం పాఠశాలకు అందజేశారు.



దీపం పథకం శకటం


కళాకారులతో మంత్రి టీజీ భరత్

అవార్డు అందుకోవడం గర్వంగా ఉంది

- అబ్దుల్ కలాం పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం శివప్రసాద్


ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఇన్‌చార్జి హెచ్‌ఎం శివప్రసాద్

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు నుంచి అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందని డా.ఏపీజే అబ్దుల్ కలాం పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం శివప్రసాద్ అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆయన రాష్ట్ర ఉత్తమ పాఠశాల అవార్డును అందుకున్నారు.

జడ్పీలో కారుణ్య నియామకాలు

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకం కింద పలువురికి శుక్రవారం జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, సీఈవో జి.నాసరరెడ్డి జడ్పీ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. నాలుగో తరగతి ఉద్యోగులకు, రికార్డు, ల్యాబ్, లైబ్రరీ అసిస్టెంట్లకు పదోన్నతులు సైతం కల్పించారు. సీనియర్ అసిస్టెంట్ కౌసల్యకు పరిపాలన అధికారిగా, ఐదు మంది రికార్డు అసిస్టెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా, కారుణ్య నియామకం కింద 6 మందికి, 28 మంది నాలుగో తరగతి ఉద్యోగులకు రికార్డు, ల్యాబ్, లైబ్రరీ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు.

'స్త్రీ శక్తి'కి శ్రీకారం

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

కర్నూలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని శుక్రవారం పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జిల్లా కలెక్టరు పి.రంజిత్‌షా, ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీనివాసులు కర్నూలులో ప్రారంభించారు. మహిళలకు ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టికెట్ జారీని మంత్రి భరత్ ప్రారంభించారు. ఆలూరులో ఎంపీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడి, మంత్రాలయంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రారంభించారు. పత్తికొండలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, కోడుమూరులో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోనిలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీ వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ, టీడీపీ ఆలూరు ఇన్‌చార్జి బి.వీరభద్రగౌడ్, టీడీపీ సీనియర్ నాయకురాలు వైకుంఠం జ్యోతి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, ఏపీ కురవ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ, జనసేన ఇన్‌చార్జి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు బస్సులో ప్రయాణించారు. జిల్లాలో వివిధ డిపోల పరిధిలో 231 పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. అందుకు అనుగుణంగా ఆర్‌ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు.


కర్నూలులో బస్సులో ప్రయాణిస్తున్న ప్రజాప్రతినిధులు

అవినీతిని అరికట్టడానికి కృషి

- రాష్ట్ర ఉప లోకాయుక్త రజిని

కర్నూలు లీగల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఉద్యోగుల్లో అవినీతిని, అలసత్వాన్ని, అధికార దుర్వినియోగాన్ని అరికట్టడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర ఉప లోకాయుక్త రజిని అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లోకాయుక్త కార్యాలయంలో జాతీయ జెండాను ఆమె ఎగురవేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి లోకాయుక్త కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి లోకాయుక్తను ఆశ్రయిస్తే విచారించి న్యాయం అందిస్తుందన్నారు.


లోకాయుక్త కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురువేస్తున్న రాష్ట్ర ఉప లోకాయుక్త రజిని

అండర్-13 బ్యాడ్మింటన్‌లో నెంబర్‌వన్ ర్యాంకు

జాతీయ స్థాయి ర్యాంకింగ్ టోర్నీలో జశ్వంత్ ప్రతిభ



నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కోల్‌కతాలో ఈ నెల 9నుంచి 14వరకు జరిగిన ఆలిండియా సబ్ జూనియర్ జాతీయ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో నంద్యాల జిల్లా కేంద్రానికి చెందిన మహంకాళి జశ్వంత్ అండర్-13 విభాగంలో అద్భుతంగా ఆడి స్వర్ణపతకం సాధించాడు. ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీలో హర్యానా రాష్ట్రానికి చెందిన స్లోక్ చౌదరి రాయ్‌పై 19-21, 21-19, 21-16 స్కోర్ తేడాతో మహంకాళి జశ్వంత్ గెలుపొందాడు. అంతేకాకుండా ఆలిండియా నెంబర్‌వన్ ర్యాంక్ సాధించాడు. జశ్వంత్‌కు బంగారు పతకం, ట్రోఫీతో పాటు రూ.72 వేలు నగదు బహుమతిని నిర్వాహకులు అందజేశారు. పశ్చిమ బెంగాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. జశ్వంత్ విజయంపై ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు ద్వారకానాథ్, కార్యదర్శి అంకమ్మ చౌదరి, జిల్లా కార్యదర్శి వంశీధర్, నంది బ్యాడ్మింటన్ శిక్షకుడు నాగార్జున తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు



మంత్రి టీజీ భరత్‌తో ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ

- కర్నూలు జిల్లాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పోలీసులులకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్ రంజిత్ బాషా ప్రశంసాపత్రాలు అందజేశారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఉద్యోగులను అభినందించారు. ఎస్పీ విక్రాంత్‌పాటిల్, జేసీ నవ్య పాల్గొన్నారు.
- నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు రోడ్లు, భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, జేసీ విష్ణుచరన్ హాజరయ్యారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.



మంత్రి బీసీ జనార్దనరెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్వో రామునాయక్

కర్నూలు జిల్లా...



కిడారి సందీప్‌కుమార్ ఆర్డీవో, కర్నూలు | కె.వేణుగోపాల్ సెట్కూర్ సీఈవో | జి.నాసరరెడ్డి జడ్పీ సీఈవో | హిమప్రభాకర్ రాజు, సీపీవో | శ్యాముల్ పాల్, డీఈవో | శాంతికళ డీఎంహెచ్‌వో | ఎస్.రాజారఘువీర్ డీఎస్‌వో | సుధీర్‌బాబు ఎక్సైజ్

తులసీదేవి సోషల్ వెల్ఫేర్ | రమణారెడ్డి డీఆర్‌డీవో | చిరంజీవి హౌసింగ్ పీడీ | నాగేశ్వరరావు ఆర్‌డబ్ల్యూఎస్ | డా.సుధాకర్‌రావు కంటి వైద్యుడు | శివరాముడు కలెక్టరేట్ ఏవో | గోవిందసింగ్ కలెక్టరేట్ | వెంకటేశ్వర్లు డీఆర్వో సీసీ

సాయిఉదయ్‌రెడ్డి కలెక్టరేట్ | కుమార్‌నాథ్ కలెక్టరేట్ | వి.ప్రవీణ్‌కుమార్ కలెక్టర్ సీసీ | జయన్న కలెక్టరేట్ | రమేష్‌బాబు తహసీల్దారు | బాబు ప్రసాద్ డీఎస్పీ, కర్నూలు | వెంకట్రామయ్య డీఎస్పీ, పత్తికొండ | నాగరాజరావు, సీఐ టూటౌన్, కర్నూలు

శేషయ్య, సీఐ త్రీటౌన్, కర్నూలు | చంద్రబాబు నాయుడు రూరల్ సీఐ, కర్నూలు | దిలీప్ కుమార్ ఎస్ఐ, హొళగుంద | తిప్పన్న, కేఎంసీ | ఈరకుమార్ కేఎంసీ | మహ్మద్ హుస్సేన్, కేఎంసీ | కుమార్, కేఎంసీ | ఓబులేసు, ట్రాన్స్‌కో

సైరాబాను 'కుడా' | రాంసింగ్ నాయక్, 'కుడా' | భారతి ఏడీసీపీవో | ఎస్.మధులత డిప్యూటీ ఎంపీడీవో, గూడూరు | గంగాధర్ ఏవో, డీఎల్‌పీవో, కర్నూలు | జహీరా ఫాతిమా వాణిజ్యపన్నుల శాఖ | డేనియల్ పరిశ్రమలు | రామేశ్వరరెడ్డి తహసీల్దార్, ఆస్పరి

నంద్యాల జిల్లా...



యుగంధర్‌బాబు, ఏఎస్పీ | జనార్దన్‌రెడ్డి, డీఈవో | లీలావతి, పీడీ, ఐసీడీఎస్ | చల్లా విశ్వనాథ్, ఆర్డీవో, నంద్యాల | నరసింహులు, ఆర్డీవో, డోన్ | నాగజ్యోతి, ఆర్డీవో, ఆత్మకూరు | సత్యనారాయణ, పీడీ, డీఆర్‌డీఏ | నరసింహారావు, ఏవో, కలెక్టరేట్

నాగరాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారి | సూర్యనారాయణ డ్వామా పీడీ | నాగరాజు, డీపీఈఆర్వో | సుధాకర్‌కుమార్, ఎస్ఈ, ఏపీఎస్‌పీడీసీఎల్ | గోవిందనాయక్, పశుసంవర్థకశాఖ | నరసింహారెడ్డి, డీఎల్‌డీవో | సౌజన్య, డీటీ(కలెక్టరేట్) | శారద, ఏవో వ్యవసాయశాఖ

కవిత, ఏఈవో | నాగమునీశ్వరమ్మ, డీఎఫ్‌వో | జయరామ్, సీఐ, దిశ, నంద్యాల | ప్రవీణ్‌కుమార్, సీఐ, బనగానపల్లె | సుబ్రహ్మణ్యం, సీఐ, నందికొట్కూరు రూరల్ | సూర్యమౌళి, సీఐ, ఎస్‌బీ | కిరణ్‌కుమార్‌రెడ్డి, సీఐ, పాణ్యం | రామ్మోహన్‌రెడ్డి, ఎస్ఐ మహానంది





సురేష్, ఎస్ఐ | శ్రీనివాసులు, ఎస్ఐ | ఆంజనేయులు ఫొటోగ్రాఫర్, ఐఅండ్‌పీఆర్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం



మృతి చెందిన కుసరాజు,వెంకటసాయి, అనంతగౌతమ్

- ఆళ్లగడ్డ సమీపంలో ఢీకొన్న రెండు ప్రైవేటు బస్సులు
- 27 మంది ప్రయాణికులకు గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం

నంద్యాల/ఆళ్లగడ్డ, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు మృతి చెందగా.. మరో 27 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఒక్కసారిగా రెండు బస్సుల్లో ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. దీంతో వెంటనే తోటి ప్రయాణి కులు పోలీసులకు సమాచారమందించడంతో ఆళ్లగడ్డ పోలీసులు అక్కడి చేరుకుని వైద్యచికిత్సల నిమిత్తం ఆళ్లగడ్డ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బస్సుల్లో 49 మంది ప్రయాణికులు

శ్రీకృష్ణ ట్రావెల్స్ జగన్ ట్రావెల్స్‌కు చెందిన ఈ రెండు బస్సులు నిత్యం తిరుపతి- హైదరాబాదు రూట్‌లో తిరుగుతున్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో గురువారం రాత్రి కూడా ఈ రెండు బస్సులు తిరుపతి నుంచి హైదరాబాదుకు వివిధ ప్రాంతాలకు చెందిన 49 మంది ప్రయాణికులతో బయల్దేరాయి. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సమీపంలో ఆల్ఫా ఇంజనీరింగ్ కళాశాల వద్దకు శుక్రవారం ఉదయం తెల్లవారు జామున 3.30 గంటలకు రాగానే.. ముందుగా వెళ్తున్న జగన్ ట్రావెల్స్ బస్సును వెనుకనుంచి వస్తున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో రెండు బస్సుల్లో ప్రయాణిస్తున్న 49 మంది ప్రయాణికుల్లో 27మందికి గాయాలు కాగా.. ముగ్గురు ప్రయాణికులకు తీవ్రరక్తస్రావం కావడంతో అక్కడిక్కడే మృతి చెందారు. ప్రయాణికులందరూ నిద్రలో ఉండటంతో ప్రమాదం ఎలా జరిగిగిందో..? కూడా చెప్పలేని పరిస్థితి. అయితే పోలీసులు మాత్రం డ్రైవర్ నిర్లక్ష్యంతోనే బస్సును ఢీకొట్టినట్లు ప్రాథమిక అంచన వేసినట్లు తెలుస్తోంది.

ముగ్గురి మృతి

ఈ ఘటనలో శ్రీకృష్ణ ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల్లో ఏపీలోని అనకాపల్లి జిల్లా నేతవరం మండలం గునుపూడి గ్రామానికి చెందిన కుసరాజు (25) మృతి చెందారు. ఆయన హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రోన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. అలాగే జగన్ ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న రాజమండ్రి పట్టణానికి చెందిన వెంకటసాయి(22) మృతి చెందారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా బీరంగూడలో ఉంటున్నారు. హైదరాబాదులోని సరూర్‌నగర్‌కు చెందిన అనంత గౌతమ్(23) అక్కడికక్కడే మృతి చెందారు. రెండు బస్సుల్లోని 27మంది గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. అయితే మృతిచెందిన వారిలో వెంకటసాయి, అనంతగౌతమ్ ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారని పోలీసులు తెలిపారు. మృతులు ముగ్గురితో పాటు మిగిలిన ప్రయాణికుల్లో కూడా ఎక్కువ శాతం మంది తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని తిరుగు పయనమైనట్లు సమాచారం.



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సులు

నాటక రంగం మరింత విస్తరించాలి

- కర్నూలు కళాకారుల ప్రదర్శనలు ఢిల్లీలో ఏర్పాటు చేయిస్తా
- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
- టీజీవీ కళాక్షేత్రంలో 'సై సైరా నరసింహారెడ్డి' నాటక ప్రదర్శన



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాటక కళాకారులతో మంత్రి టీజీ భరత్

కర్నూలు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆధునిక కాలంలో నాటక రంగం మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీవీ కళాక్షేత్రంలో శుక్రవారం రాత్రి జిల్లాకు చెందిన తొలితరం స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రను తెలిపే 'సై సైరా నరసింహారెడ్డి' చారిత్రక నాటకం ప్రదర్శించారు. టీజీవీ కళాక్షేత్రం కళాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ నాటక ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా మంత్రి టీజీ భరత్ విచ్చేసి ప్రారంభించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు కళాకారుల ప్రదర్శనలు ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లి అక్కడ ప్రదర్శనలకు కృషిచేస్తానని అన్నారు. జిల్లాలో రంగస్థల కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలు టీజీవీ కళాక్షేత్రం ద్వారా తన దృష్టికి తెస్తే సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పారిశ్రామికవేత్త టీవీ రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్ర మనకు ఆదర్శమన్నారు. కళాక్షేత్రం అధ్యక్షుడు కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే బుడ్డా వెంగళరెడ్డి నరసింహారెడ్డి చరిత్రను నాటకరూపంలో తీసుకువచ్చేందుకు కృషి చేశారని, టీజీవీ కళాక్షేత్రం ఈనాటకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శిస్తోందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ సై సైరా నరసింహారెడ్డి నాటకంలోని కళాకారులను సత్కరించారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన టీజీవీ కళాక్షేత్రం కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాక్షేత్రం కార్యదర్శి యాగంటీశ్వరప్ప, కళాకారులు కేవీ రమణ, జీవీ శ్రీనివాసరెడ్డి, పి. రాజారత్నం, మహమ్మద్ మియా పాల్గొన్నారు.



నాటకంలోని ఓ దృశ్యం

అలరించిన 'సై సైరా నరసింహారెడ్డి' నాటకం...

జిల్లా తొలితరం స్వాతంత్ర్య పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రను తెలియజేసే 'సై సైరా నరసింహారెడ్డి' చారిత్రక నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. బ్రిటీష దొరలపై నరసింహారెడ్డి సాగించిన పోరాటాలను కళ్లకు కట్టేలా, సురభి సెట్టింగులతో ఈనాటక ప్రదర్శన సాగింది. దివంగత నాటక రచయిత పల్లేటి లక్ష్మీకులశేఖర్ రాసిన ఈనాటకానికి కళాక్షేత్రం అధ్యక్షుడు కళారత్న పత్తి ఓబులయ్య దర్శకత్వం వహించారు. ఇందులో జీవీ శ్రీనివాసరెడ్డి, చల్లా నవీన్‌కుమార్‌చౌదరి, మహమ్మద్‌మియా, ఆర్.శ్యామ్యూల్, గాండ్ల లక్ష్మన్న, బాలవెంకటేశ్వర్లు, పి. రాజారత్నం, సంగా ఆంజనేయులు, పి.భాస్కర్, సురభి ప్రభావతి, హసీనా జాన్ వివిధ పాత్రల్లో ప్రేక్షకులను మెప్పించారు.

నేడు శ్రీకృష్ణాష్టమి



కర్నూలు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ భగవానుడి జన్మదిన వేడుక 'శ్రీకృష్ణ జన్మాష్టమి'ని శనివారం ఉమ్మడి జిల్లాలోని శైవ భక్తులు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మందిరాల్లో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక, మహిళా సంస్థల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాలు, శ్రీకృష్ణ, గోపిక, రాధ వేషధారణ పోటలు, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేశారు. కర్నూలు నగరంలో నంద్యాల చెకపోస్టు సమీపంలోని శ్రీకృష్ణ మందిరంలో, కిడ్స్ వరల్డ్ ఎదురుగా ఉన్న ఇస్కాన్ ధ్యాన కేంద్రంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ పాఠశాలల్లో, భరత మాత మాతృమండలి కర్నూలు శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నారు.

సేవకు ప్రశంసా పత్రం

నంద్యాల ఎడ్యుకేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు హెడ్ మదన్‌మోహన్‌కు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జిల్లా రాజకుమారి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో బాలికల కోసం మరుగుదొడ్ల నిర్మాణం, ట్రక్ డ్రైవర్‌లకు ఆరోగ్యశిబిరాలు, రహదారి బద్రతా కార్యక్రమాలు వంటి సమాజహిత చర్యలకు ప్రశంసాపత్రం పొందారు.



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఆర్ఈపీఎల్ ప్రాజెక్టు హెడ్ మదన్ మోహన్

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

బనగానపల్లె, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కైప గ్రామంలో చోటుచేసుకున్నట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలి పారు. వివరాలు.. గ్రామానికి చెందిన వెంకటరామిరెడ్డి (35) అనే రైతుకు మూడెకరాల పొలం ఉంది. మరో ఇరవై ఐదు ఎకరాలను కౌలుకు తీసుకున్నాడు. కౌలుకు తీసుకున్న పొలంలో మిరప పంట వేసి రూ.30లక్షల వరకు అప్పులు చేశాడు. అప్పులు ఎలా తీర్చాలో అర్థంకాక మానసిక వేదనకు గురయ్యాడు. జీవితంపై విరక్తి చెంది తనసొంత పొలంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రైతుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బైకు అదుపుతప్పి ఒకరి మృతి

కర్నూలు క్రైం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వడ్డేరాజు (31) అనే వ్యక్తి మృతిచెందాడు. కోడుమూరు మండలం ప్యాలకుర్తికి చెందిన వడ్డె రాజు తన భార్య దుర్గ, సోదరితో కలిసి మోటారు సైకిల్‌పైన కల్లూరు మండలం తడకనపల్లెలో శుభకార్యానికి వచ్చారు. తిరిగి స్వగ్రామానికి ముగ్గురు వెళ్తుండగా.. బైక్ అదుపు తప్పి చిన్నటేకూరు వంతెన వద్ద రెయిలింగ్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజు అక్కకడడిక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, చికి త్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధనుంజయ తెలిపారు.


27వార్డు అబ్బాస్‌నగర్ వద్ద పూజ చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి


కేడీసీసీబీ వద్ద జెండాను ఎగురవేస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి


మిలటరికాలనీ వద్ద జెండాను ఎగురవేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి


పంచలింగాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కర్నూలు ఎంపీ నాగరాజు

జిల్లా సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం: కలెక్టర్

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో, క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరు: 79వ స్వాతంత్ర దిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం 27వ వార్డు అబ్బాస్‌నగర్ పార్క్‌లో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, 29వ వార్డు శరీన్‌నగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దిన వేడుకల్లో గౌరుచరిత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.

కర్నూలు రూరల్: కర్నూలు మండలం మిలటరికాలనీలో ఆల్ ఇండియా పారామిలటరి మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర్య దిన వేడుకలకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.

కర్నూలు క్రైం: స్థానిక డీఐజీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ డా.కోయ ప్రవీణ్ జాతీయ జెండాను ఎగురవేసి, అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

● జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏపీఎస్పీ రెండో బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.

కర్నూలు లీగల్: 79వ స్వాతంత్ర వేడుకల్లో భాగంగా స్థానిక జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

కర్నూలు న్యూసిటీ: జిల్లా పరిషత్ పరిపాలన భవనంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

● నగరపాలక సంస్థలో నగర మేయర్ బీవై. రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ్ జెండాను ఎగురవేశారు.


జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కర్నూలు (కల్చరల్): నగరంలోని టీజీవీ కళాక్షేత్రం వద్ద కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య ఎగురవేశారు.

● అలాగే ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కర్నూలు అర్బన్: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కుడాచైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

కర్నూలు అగ్రికల్చర్: కర్నూలు నగరంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రాంగణంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బ్యాంకు ఆవరణంలో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

● స్థానిక సంతోష్ నగర్‌లోని సంసిద్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహంతుల్లా, పాల్గొన్నారు.


జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న డీఐజీ కోయ ప్రవీణ్


జిల్లా కోర్టులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది


జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద...


కాంగ్రెస్ కార్యాలయం వద్ద...


ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద..



ఉలిందకొండ సింగిల్ విండో కార్యాలయం వద్ద..



విద్యార్థుల విన్యాసాలు


ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మేయర్, కమిషనర్


నగరంలోని టీజీవీ కళాక్షేత్రం వద్ద...


జెండాను ఎగురవేస్తున్న సీపీఎం నాయకులు


ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయంలో ..


గూడూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో...


హుసేనాపురం పంచాయతీ కార్యాలయంలో..


సెట్కూరు కార్యాలయంలో..


కిమ్స్ ఆసుపత్రి వద్ద..


కార్మిక శాఖ కార్యాలయంలో ..


గుట్టపాడులో సర్పంచ్ నర్ల మోహన్ రెడ్డి


జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..


అమడగుంట్లలో బహుమతి అందిస్తున్న హెచ్‌ఎం


కర్నూలు మార్కెట్‌యార్డు వద్ద..


కర్నూలులోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో..


సి.బెళగల్‌లో..

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు: మంత్రి టీజీ భరత్

● స్త్రీ శక్తి పథకం ప్రారంభం

కర్నూలు రూరల్ ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు కొత్తబస్టాండ్‌లో శుక్రవారం 'స్త్రీ శక్తి' పథకాన్ని కలెక్టర్ రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, కుడా చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేసి ప్రజల మన్నలను మరింత పొందారని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 బస్సులకు గాను 290 దాకా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం కేటాయించామన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న నేత అని నిరంతరం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం పోరాటం చేస్తున్నారని వివరించారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాకు అనేక పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. పల్లెవెలుగు బస్సులో కొత్తబస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో ఆర్ ఎం శ్రీనివాసులు, టీడీపీ మహిళా నాయకురాలు పార్వతమ్మ, ఏపీ డీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావుయాదవ్ పాల్గొన్నారు.


మహిళలకు జీరో టికెట్ ఇస్తున్న మంత్రి భరత్


ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

మహిళలకు ఉచిత బస్సు : ఎమ్మెల్యే

కోడుమూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. స్థానిక కొత్తబస్టాండ్‌లో శుక్రవారం మహిళలకు ఉచిత బస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఐడీ కార్డు చూపించి మహిళలు వాళ్లకు కేటాయించిన బస్సులో ఫ్రీగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. బస్సులో కొంత సేపు మహిళతో పాటు ఆయన కూడా ప్రయాణం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, వీఆర్వోలు ఎల్లప్ప, పరమేశ్ టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు, బడెసాగౌడ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి టీజీ భరత్‌ను కలిసిన ఆకేపోగు ప్రభాకర్

గూడూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మంత్రి టీజీ భరత్‌ను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఆకేపోగు ప్రభాకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని మంత్రి ఆకేపోగు ప్రభాకర్ సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎల్ సుధాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు ఆర్ చంద్రారెడ్డి ఉన్నారు.


భరత్‌తో ఆకేపోగు

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

కర్నూలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కోడుమూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు భార్య వెంకటలక్ష్మీ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయలయ్యాయి. ఆమెను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి శుక్రవారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గుర్తుతెలియన వాహనం ఢీకొని గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్యాలకుర్తి గ్రామానికి చెందిన దుర్గ (24), అలేఖ్య (16)లను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు.


ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి

నేడు జిల్లా గోశాలలో జన్మాష్టమి వేడుకలు

కర్నూలు కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పార్కురోడ్డులో గల జిల్లా గోశాలలో శనివారం జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గాయత్రి గో సేవా సమితి కార్యదర్శి రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 6 గంటలకు గోశాలలోని శ్రీకృష్ణ పరమాత్మ ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలు, అనంతరం అష్టోత్తర శత నామార్చన, తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమం, అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం, ఉత్సవమూర్తికి పల్లకీ సేవ కార్యక్రమాలు ఉంటాయని ఆమె తెలిపారు.

కల్లూరు: నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని శ్రీకృష్ణ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఎమ్మెల్యే గౌరుచరిత ప్రారంభించారు.అనంతరం పూజలు చేశారు.

కర్నూలు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అజ్మత్‌బీ

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ కమిటీకి ఎట్టకేలకు పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యకార్యదర్శి రాజశేఖర్ గురువారం రాత్రి జీవో 717ను విడుదల చేశారు. మంత్రి టీజీ భరత్ సిఫారసుతో ఈ పాలక వర్గం ఏర్పాటైంది. ఈ కమిటీకి గౌరవ చైర్మన్‌గా మంత్రి టీజీ భరత్‌తో పాటు చైర్మన్‌గా గోల్కొండ అజ్మత్‌బీ నియమితులయ్యారు. వైస్ చైర్మన్‌గా కే.శేషగిరిశెట్టి, డైరెక్టర్లుగా ఎరుకలి సంధ్య, ఆర్.కళ్యాణి, పోలుదాసు మాధవస్వామి, దాసర జయశ్రీ, గండ్ల శ్రీధర్, భూసపోగు చిన్నమ్మ, అంబడపూడి మారుతి, కాశపోగు సువార్తమ్మ, పసుపుల పవన్ కుమార్, వడ్ల లక్ష్మి, పినికాలపాటి లలిత, బెల్గాం షేక్ మహ్మద్ ఆలీ, ఈ.వెంకటేశ్, కల్లూరు సహకార సంఘం చైర్మన్ వెంకటేశ్‌తో పాటు అధికారుల కోటాలో మార్కెటింగ్ శాఖ ఏడీఎం నారాయణమూర్తితో పాటు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బీవై రామయ్య నియమితులయ్యారు. వీరంతా కర్నూలు మార్కెట్ కమిటీ యార్డులో శనివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

యోగా మాస్టర్ అవినాష్‌కు ప్రశంసాపత్రం

కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ యోగా మాస్టర్ అవినాశ్ ఉత్తమ సేవా పత్రం అందుకున్నారు. శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా రాష్ట్రమంత్రి టీజీ భరత్, కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా అందుకున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో 30 రోజులు యోగా సేవలు అందించారు. అవినాశ్‌తో పాటు యోగా మాస్టర్లు శ్రీనివాసులు, విజయ్ కుమార్ పురస్కారం అందుకున్నారు.


మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న యోగా మాస్టర్ అవినాశ్

వాడవాడలా జెండా పండుగ


జెండాను ఎగురవేస్తున్న సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్


టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు


పత్తికొండలో ల్యాప్‌టాప్ ఇస్తున్న ఎమ్మెల్యే


పత్తికొండ కోర్టులో న్యాయాధికారి జ్యోత్స్నదేవి


పెద్దహరివాణం జడ్పీ పాఠశాలలో దేవేంద్రప్ప..


పత్తికొండలో ఆర్డీవో భరత్‌నాయక్, అధికారులు


ఆలూరులో వీరభద్రగౌడ్


ఆదోనిలో డీఎస్పీ హేమలత జెండా వందనం


మద్దికెరలో సర్పంచ్ బండారు సుహాసిని


తుగ్గలి జడ్పీ పాఠశాలలో తుగ్గలి నాగేంద్ర..


ఆదోని అక్షర శ్రీ పాఠశాలలో..


జెండా వందనం చేస్తున్న గుడిసె క్రిష్టమ్మ

ఆదోని/ఆదోనిఅగ్రికల్చర్/ఆదోని టౌన్/ ఆలూరు/ పత్తికొండ/ మద్దికెర/ తుగ్గలి/ వెల్దుర్తి/ దేవనకొండ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ డీఎస్పీ హేమలత, జెండాను ఎగురవేశారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, పెద్దహరివాణం జడ్పీ ఉన్నత పాఠశాలలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, కార్యాలయంలో టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ జెండాను ఎగురవేశారు. నెహ్రూ పాఠశాలలో హెచ్‌ఎం ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు జెండాను ఎగురవేశారు. మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ జెండాను ఎగురవేశారు. ఆర్ట్స్ కళాశాలలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పెద్ద హరివాణం జిల్లా పరిషత్ పాఠశాలలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప జెండాను ఎగురవేసి మాట్లాడారు. పత్తికొండ బాలికల గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే శ్యాంబాబు వేడుకలకు హాజరయ్యారు. కోర్టులో న్యాయాధికారి జ్యోత్స్నదేవి, కార్యాలయంలో ఆర్డీవో భరత్‌నాయక్ ఆవిష్కరించారు. తుగ్గలి జడ్పీ పాఠశాలలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మారెల్ల, ఉప్పర్లపల్లి సొసైటీల్లో వైపీ ప్రభాకర్ రెడ్డి, అప్పా వేణుగోపాల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామాంజినమ్మ జెండాను ఎగురవేశారు. మద్దికెరలో సర్పంచ్ బండారు సుహాసిని, దేవనకొండలో తహసీల్దార్ రామాంజినేయులు, ఎంపీపీ లక్ష్మిదేవి జెండాను ఎగురవేశారు. వెల్దుర్తిలో తహసీల్దార్ చంద్రశేఖరవర్మ ఎగుర వేశారు. చిప్పగిరిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఏరూరులో మాజీ జడ్పీటీసీ మీనాక్షినాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు.




చిప్పగిరిలో ఎమ్మెల్యే విరుపాక్షి, ఆదోనిలో చైర్‌పర్సన్, కమిషనర్.. దేవనకొండలో తహసీల్దార్ రామాంజనేయులు

మహిళలకు అండగా టీడీపీ

- స్త్రీ శక్తి అమలు.. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభం
- బస్సులో ప్రయాణించిన ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యే శ్యాంబాబు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు


రైట్ రైట్.. ఆదోనిలో బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న మీనాక్షినాయుడు


ఇక విజయమే.. ఆలూరులో బస్సు వద్ద ఎంపీ, టీడీపీ నాయకులు

ఆలూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి వారికి సీఎం చంద్రబాబు అండగా నిలిచారుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొజ్జమ్మ అన్నారు. శుక్రవారం ఆలూరు ఆర్టీసీ బస్టాండులో స్త్రీ శక్తి పథకాన్ని హౌసింగ్ పీ డీ చిరంజీవిరెడ్డి ఆధ్వర్యంలో వారు ప్రారంభించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన సీఎంకు మహిళలు కృతజ్ఞతలు తెలెపుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మద్దిలేటిస్వామి, టీడీపీ నాయకులు కామినహాల్ రమేష్, మీనాక్షినాయుడు, రామచంద్రనాయుడు, రఘుప్రసాద్ రెడ్డి, అట్టేకల్ బాబు, సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

పత్తికొండ: మహిళలకు టీడీపీ అండగా ఉంటుందని, సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలు విజయవంతమైనట్లు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. శుక్రవారం పత్తికొండ ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మెల్యే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్ అందచేసి వారిని బస్సులోకి ఆహ్వానించారు. మహిళల ఆర్థిక సాధికారిత సాధించేందుకు చంద్రబాబు పొదుపుసంఘాలను ప్రవేశపెట్టి ప్రోత్సహించారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.60 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకునేఉ అవకాశం ఉందన్నారు. ఆర్డీవో భరత్‌నాయక్, ఆర్టీసీ డిప్యూటి సిఎంఈ హరినాథ్, నాయకులు ఉన్నారు.

ఆదోని: ఉచిత బస్సు ప్రాయణాన్ని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, గుడిసె కృష్ణమ్మ, జనసేన ఇన్‌చార్జి మల్లప్ప, బీజేపీ నాయకుడు విట్టా రమేష్ ఆదోని బస్టాండులో ప్రారంభించారు. మీనాక్షినాయుడు మాట్లాడుతూ స్త్రీ శక్తి కింద ఐదు రకాల బస్సుల్లో మహిళలకు జీరో టికెట్‌తో ప్రయాణం కల్పిస్తారన్నారు. ఇప్పటికే పాసులు ఉన్నవారికి గడువు పూర్తయ్యాక మాత్రమే జీరో ఫేర్ టిక్కెట్లు జారీ చేస్తారన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. వైసీపీకి చెందిన యూ ట్యూబర్లు, ప్రభుత్వంపై బురదజల్లేందుకు పనిగట్టుకుని ఫేక్ వీడియోలు పోస్టు చేస్తున్నారని ఆరోపించారు. రంగస్వామినాయుడు, మదిరె వీరేష్, నాగరాజుగౌడ్, జనసేన నాయకులు రేణువర్మ షాదికాబేగం, పాల్గొన్నారు.


పత్తికొండ: బస్సులో ప్రయాణిస్తున్నఎమ్మెల్యే


జీరో టికెట్ ఇదిగో.... ఆలూరులో టికెట్ ఇస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు


మహిళలు ఖుషీ. దేవనకొండ-బంటుపల్లి మార్గం ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికుల ఆనందం

దేవనకొండ: మండల కేంద్రం నుంచి మహిళలు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు.

‘పది’లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు



హొళగుంద : నగదు ఇస్తున్న వెంకట శివప్రసాద్


ఆస్పరి : నగదు ఇస్తున్న దాత శ్రీనివాస నాయన

తుగ్గలి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో ప్రతిభ కనబరిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్, గుంతా రఘు, అన్నారు. శుక్రవారం జొన్నగిరి జడ్పీ పాఠశాలలో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన శిల్పకు రూ.2,500, మురళినాయక్‌కు రూ.1,500, శంకర్ నాయక్‌కు రూ.1,000 అందించారు.

హొళగుంద: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 2024-25 పదదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు టీడీపీ నాయకుడు, మిక్కిలినేని వెంకట శివప్రసాద్ బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎన్.నందేశ్‌కు రూ.50వేలు, ప్రవళికకు రూ.30వేలు, రంజిత్ కుమార్‌కు రూ.20వేలు ఇచ్చినట్లు హెచ్‌ఎం కబీర్ సాబ్ తెలిపారు. చైర్మెన్ ద్వారకానాథ్, రాజు పొంపన్నగౌడ, వీరన్నగోడ, అబ్దుల్ సుభాన్ ఉన్నారు.

ఆస్పరి: మండలంలోని బినిగేర గ్రామ విద్యార్థులకు దాత శ్రీనివాస నాయన శుక్రవారం బహుమతులు అందజేశారు. విరుపాపురం జడ్పీ పాఠశాలలో చదివి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన పావనికి రూ.14 వేలు, రెండో స్థానంలో నిలిచిన స్వామికి రూ.10వేలు అందజేశారు.

భయం భయంగా విధులు

- శిథిలావస్థలో ఆలూరు తహసీల్దార్ కార్యాలయం


శిథిలమైన కార్యాలయం పైకప్పు

ఆలూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. భవనం బ్రిటీష్ కాలంలో నిర్మించిది కావడతో శిథిలావస్థకు చేరింది. పైకప్పు నుంచి వర్షపునీరు లీకేజీ కావడంతో సిబ్బంది బక్కెట్లను ఏర్పాటు చేశారు. స్లాబ్ పూర్తిగా దెబ్బతినడంతో సపోర్ట్‌గా పెద్ద దూలాన్ని ఏర్పాటు చేశారు. అ భవనంలో పనిచేయలేమని ఉద్యోగులు అప్పటి ఆర్డీవో రామలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్వయంగా పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలోకి మార్పు చేయాలని సూచించగా, చిన్నదిగా ఉండటంతో రికార్డులు ఉంచేందుకు అణువుగా లేదని రెవెన్యూ అధికారులు ఆసక్తి చూపలేదు. అధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

మద్దికెర ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎం.అగ్రహారం గ్రామం శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. శుక్రవారం రూ.4 లక్షల విరాళం అందజేశారు. ఇప్పటికే స్థల సేకరణకు రూ.1.50 లక్షలను ఇచ్చానని, దీంతో మొత్తం రూ.5.50లక్షలు అందజేశానన్నారు.

పబ్లిక్ నోటీస్

తేది:16-08-2025

కర్నూల్ జిల్లాలకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ **జెంటారీ రెన్యూవబుల్స్ ఇండియా క్లస్టర్ వన్ ప్రైవేట్ లిమిటెడ్, గురుగ్రామ్, హర్యానా** వారు భూమి యజమానుల వద్ద నుండి కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లయింట్ వారికి భూములు అమ్ముటకు సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, బదిలీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్పిడి, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు, తనఖా, సదలింపు, రూపకల్పన, బిక్వెస్ట్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్‌లు, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 15 (పదహైదు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

భూమి మరియు దాని యజమానుల షెడ్యూల్ మరియు వివరాలు వరుసగా

లొకేషన్ నం	రైతు పేరు	ఖాతా నెం.	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం	గ్రామం	మండలం
G-086	బి తిమ్మారెడ్డి S/o బి వీరా రెడ్డి	459	48-B	6.75	చింతకుంట	హొలహర్వి
	బి రమాదేవి W/o బి తిమ్మారెడ్డి	1126	44E	18.62	చింతకుంట	హొలహర్వి
	బి తిమ్మారెడ్డి S/o బి వీరా రెడ్డి	459	49	2.44	చింతకుంట	హొలహర్వి
	బి తిమ్మారెడ్డి S/o బి వీరా రెడ్డి	459	40	8.06	చింతకుంట	హొలహర్వి
G-030	బి హనుమంత్ రెడ్డి S/o రామాంజినేయులు	153	149-C	3.05	యేరూరు	చిప్పగిరి
	సి జోత్స్న C/o సి సోమశేఖర్	1082	149-D	2.64	యేరూరు	చిప్పగిరి
	సి శ్రీవాణి C/o C ధనుంజయ	1083	149-D	2.63	యేరూరు	చిప్పగిరి
	బి హనుమంత రెడ్డి S/o రామాంజినేయులు	153	150-C	1.29	యేరూరు	చిప్పగిరి
	సి జోత్స్న C/o సి సోమశేఖర్	1082	150-D	0.65	యేరూరు	చిప్పగిరి
	సి శ్రీవాణి C/o C ధనుంజయ	1083	150-D	0.66	యేరూరు	చిప్పగిరి
	కమలమ్మ W/o R ఓబులేష్	1767	149-C	3.05	యేరూరు	చిప్పగిరి
	అమర్‌నాథ్ S/o C పార్థనాయుడు	447	149-D	5.27	యేరూరు	చిప్పగిరి
	కమలమ్మ W/o R ఓబులేష్	1767	150-C	1.29	యేరూరు	చిప్పగిరి
	అమర్‌నాథ్ S/o C పార్థనాయుడు	447	150-D	1.31	యేరూరు	చిప్పగిరి
G-033	సంగీత W/o మల్లికార్జున	514	102-A	4.60	పచెరహాల్లి	హొలహర్వి
	H. బాబు S/o నరసప్ప	515	102-A	4.60	పచెరహాల్లి	హొలహర్వి
	K. సీతారాముడు S/o K. శంకరప్ప	580	101	3.02	పచెరహాల్లి	హొలహర్వి
	ఈరన్న S/o కొరవప్ప	320	102-B	3.00	పచెరహాల్లి	హొలహర్వి
	ఈరమ్మ W/o నరసప్ప	512	102-B	3.05	పచెరహాల్లి	హొలహర్వి
	K. మల్లికార్జున S/o K. శంకరప్ప	579	101	3.02	పచెరహాల్లి	హొలహర్వి
	K. శేకప్ప S/o K. శంకరప్ప	581	101	3.02	పచెరహాల్లి	హొలహర్వి
G-056	U నీలమ్మ W/o U రుద్రగౌడ్ W/o U రుద్రగౌడ్	791	36-A	5.00	మేదేహాల్	హొలహర్వి
	G శకుంతల W/o సిద్దప్ప	790	36-A	5.00	మేదేహాల్	హొలహర్వి
	D వీరేశ S/o సన్న ఈరణ్ణ	741	36-B	3.10	మేదేహాల్	హొలహర్వి
	U భారతి W/o U రాజశేఖర్	792	36-A	3.55	మేదేహాల్	హొలహర్వి
	D వీరేశ S/o సన్న ఈరణ్ణ	741	34a	3.50	మేదేహాల్	హొలహర్వి
	D శేకన్న S/o సన్న ఈరణ్ణ	742	34a	3.50	మేదేహాల్	హొలహర్వి
G-121	నాగేంద్ర C/o Late R నాయుడు	320	127-C	7.24	కామినహాల్	హొలహర్వి
	R లక్ష్మీదేవి W/o R నాయుడు	409	126-B1	4.55	కామినహాల్	హొలహర్వి
	R లిఖిత W/o R నాగేంద్ర	786	126-B1	2.00	కామినహాల్	హొలహర్వి
G-085	శ్యామలాదేవి W/o బసవరాజ గౌడ్	6	265-B1	6.83	విరుపాపురం	హొలహర్వి
	గోనెహాల్ పార్వతమ్మ W/o ముదుక	908	271-B	2.66	విరుపాపురం	హొలహర్వి
G-046	C రవికుమార్ S/o C అనంత పద్మనాభరావు	1728	84-A	3.22	చింతకుంట	హొలహర్వి
	C మోహన్ విట్టల్ S/o C అనంత పద్మనాభరావు	1726	84-A	2.30	చింతకుంట	హొలహర్వి
	C శ్రీధర్ S/o C అనంత పద్మనాభరావు	1620	84-A	8.86	చింతకుంట	హొలహర్వి
	పార్వతి W/o దుర్గన్న	1017	84-B1	4.40	చింతకుంట	హొలహర్వి
G-054	K పెద్దరంగన్న S/o K మల్లికార్జున	5373	834-C1B	3.99	హత్తిబెళగల్	ఆలూరు
	K అనిఫ్‌సాబ్ S/o అబ్దుల్‌సాబ్	875	834-C1	3.06	హత్తిబెళగల్	ఆలూరు
	K చిన్న రంగన్న S/o K మల్లికార్జున	5374	834-C1A	3.99	హత్తిబెళగల్	ఆలూరు
	K అరికెర బాషా S/o K అనిఫ్ సాబ్	4142	834-C2	5.19	హత్తిబెళగల్	ఆలూరు
G-062	దళవాయి తిమ్మప్ప S/o వెంకటప్ప	824	136 (1026)	5.68	కురువళ్లి	ఆలూరు
	మసునూరు తిమ్మప్ప S/o నారాయణప్ప	305	136 (999)	3.97	కురువళ్లి	ఆలూరు
	D భీమలింగప్ప S/o వెంకటప్ప	825	136 (1024)	5.80	కురువళ్లి	ఆలూరు
	D నారాయణ C/o D తిమ్మప్ప	744	136 (1000)	3.86	కురువళ్లి	ఆలూరు
	గోవింద్ రాజులు S/o సన్న తిమ్మప్ప	743	136 (1001)	3.86	కురువళ్లి	ఆలూరు
G-049	G.ఓబులేష్ S/o సుంకన్న	1682	245	4.62	రామదుర్గం	చిప్పగిరి
	G.భీమలింగప్ప S/o G.ఓబులేష్	2145	240	4.28	రామదుర్గం	చిప్పగిరి
	సులోచనమ్మ W/o తిప్పారెడ్డి	1684	245	5.00	రామదుర్గం	చిప్పగిరి
	హెంన్నూరప్ప S/o ఓబులేశప్ప	2477	237	2.75	రామదుర్గం	చిప్పగిరి
G-069	K.వన్నూర్ స్వామి S/o K.పాండురంగ	336	111B	9.40	బిలేహాళ్	హొలహర్వి
	H.చిన్న రంగప్ప S/o H.ధారన్న	1303	111A	1.15	బిలేహాళ్	హొలహర్వి
	H.రంగప్ప S/o H.ధారన్న	748	111A	1.55	బిలేహాళ్	హొలహర్వి
	G.శకుంతలమ్మ W/o K.వన్నూర్ స్వామి	968	111B	8.30	బిలేహాళ్	హొలహర్వి
G-070	మల్లికార్జున S/o రామాంజనేయులు	42	40	6.45	మల్లికార్జునహల్లి	హొలహర్వి
	M.హనుమంతు S/o రామాంజనేయులు	361	40	6.45	మల్లికార్జునహల్లి	హొలహర్వి
	K.తిమ్మప్ప S/o పెద్ద భీమప్ప	62	39	3.00	మల్లికార్జునహల్లి	హొలహర్వి
G-114	C హనుమంతప్రసాద్ S/O శ్రీరామదాసు	2093	658	0.63	చింతకుంట	హొలహర్వి
	C హనుమంతప్రసాద్ S/O శ్రీరామదాసు	2093	657	1.62	చింతకుంట	హొలహర్వి

శ్రీ V.A.N. మూర్తి, హెచ్.నెం. 8-3-684/3/15/1/53, T-2, అషుతోష్ రెసిడెన్సీ, ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073, తెలంగాణ ఫోన్ నెం. +91 40 35833636
Office@vangmailegalfirm.com, www.vangmailegalfirm.com

అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

ఆలయ అభివృద్ధి పనులకు విరాళం


దాతకు స్వామి వారి ప్రసాదాలను అందిస్తున్న దృశ్యం

కౌతాళం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి వారికి భక్తులు శ్రావణ మాసంలో భాగంగా శుక్రవారం రోజు దేవాలయంలో చేపడుతున్న జీర్ణోద్ధారణ పనులకు ఎమ్మిగనూరు పట్టణ వాస్తవ్యులు శివమ్మ కుటుంబ సభ్యులు రూ.50,000ల నగదును విరాళంగా అందజేశారని ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈవో వాణి తెలిపారు. దాతలకు ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహదేవప్ప స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహదేవప్ప స్వామి ఉన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభం


గోనెగండ్లలో పూజలు అందుకుంటున్న శ్రీకృష్ణుడు

గోనెగండ్ల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన గోనెగండ్ల తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు యాదవ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ యాదవ్, బావిగడ్డ ఈరన్నయాదవ్, నాగన్నయాదవ్ తెలిపారు. 16వ తేదీన శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం స్వామివారికి తుంగభద్ర జలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం తులసీ అర్చన, నవగ్రహపూజ, క్షీరాభిషేకం, నూతన వధూవరులచే గోపూజా మహామంగళహారతి నిర్వహిస్తారు. వేదపండితులు మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు శ్రీకృష్ణ దేవాలయం నుంచి భీరప్పదేవాలయం వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి- పూజలు, రథోత్సవాలు, పరిమళ ప్రసాదం బంద్

మంత్రాలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మధ్వ సాంప్రదాయ ప్రకారం బృందావనానికి నిత్యం జరిగే సేవలు బంద్ చేస్తారు. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో కేవలం బృందావనానికి నిర్మల విసర్జనం, నిర్వహించి మూలరాములకు పూజలు చేసి మహా మంగళ హారతులు ఇస్తారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పీఠాధిపతి పూర్ణ భోద పూజమందిరంలో సంతాన గోపాలకృష్ణ స్వామికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ఎమ్మిగనూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కలుగొట్లరోడ్డులో ఉన్న ఎంబీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. కర్నూలులో ఓ ప్రైవేటు వైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని చర్చి పాస్టర్ జయరాజ్ ప్రారంభించారు. వైద్యశిబిరంలో 1540మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. అలాగే ఉచితంగా మందులు అందజేశారు. 650మందికి ఆపరేషన్లు అవసరం నిర్ధారించటంతో ఎంబీ చర్చి సంఘం ఉచింతంగా ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చర్చి కార్యద ర్శి బాస్కర్ బాబు, వైద్యులు బాలాజీ, నిరంజన్, సమీర్, సుజిత, మంజూల, ప్రియాంక, హరిత పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

గోనెగండ్ల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఉన్నత పాఠశాలలో 2024-25 పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు ఉస్మాన్ బాషా తన సొంత డబ్బులను విద్యార్థులకు బహుమతిగా ప్రకటించారు. 16 ఏళ్లుగా ఉపాధ్యాయులు ఉస్మాన్‌బాషా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉండేందుకు గాను ఈలాంటి బహుమతులు అందజేయడం చాల మంచి విషయం అని పిల్లల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగభూషణం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

కోసిగి ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కోసిగి మండల పరిధిలోని పెండేకల్లు ఫీడర్ పరిధిలో ఉన్న నర్సగేని లక్ష్మి, ప్రకాష్, ఆకాష్, ప్రతాప్ రైతులకు సంబంధించిన రూ.లక్ష విలువ చేసే ఎద్దు విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందింది. సమీప పొలంలోని బుడిగి హనుమంతు అనే రైతుకు సంబంధించి పొలంలో ఉన్న విద్యుత్ తీగలు మనిషికి అందే ఎత్తులో ఉండటంతో ప్రమాదవశత్తు ఎద్దు గట్టుపై మేత మేస్తుండగా... విద్యుత్‌షాక్‌కు గురై ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు లక్ష్మి విజ్ఞప్తి చేశారు.


జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి


జెండాను ఎగురవేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి


కౌతాళం పోలీస్‌స్టేషన్‌లో మువ్వన్నెల జెండాను ఎగరవేస్తున్న సీఐ అశోక్ కుమార్


తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఎమ్మిగనూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్ర్య తెచ్చిన మహనీయుల అడుగుజాడల్లో నడిచి దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయపతాకాన్ని ఎగురవేశారు. అంతకు ముందు ఎన్‌సీసీ విద్యార్థులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డీఈ నీరజ, ఏఈ మదన్, శరత్, పీవో జయవర్ధన్, కౌన్సిలర్లు రామదాసు గౌడ్, సరోజమ్మ, స్వాతీ, వాహీద్, మాజీ కౌన్సిలర్లు కొండయ్య చౌదరి, సుందరరాజు, ముల్లాకలీముల్లా, రంగస్వామి గౌడ్, రామకృష్ణ నాయుడు, కమ్మ మహేంద్ర బాబు, శాబీర్, నవాజ్, మాచాని శివకుమార్, ప్రతాప్ రెడ్డి, వినయ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రాలయం: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని సింగిల్ విండో కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గిరిజమ్మ, ఎంపీడీవో నూర్జహాన్, మంత్రాలయం, మాధవరం పోలీస్ స్టేషన్‌లలో శివాంజల్, విజయకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వరదరాజులు, కంసాలి నరసింహ, డైరెక్టర్లు డీసీ తిమ్మప్ప, కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాగమ్మ, మంత్రాలయం వివిధ గ్రామాల్లోని పాఠశాలలో హెచ్ఎంలు అంపయ్య, విఠోభరావు, లచ్చప్ప, రామ్మోహన్, చంద్రశేఖర్ ఆచార్ పాల్గొన్నారు.

కౌతాళం: మండలంలో శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలను అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అమరేశ, పోలీస్ స్టేషన్‌లో సీఐ అశోక్ కుమార్, ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో ఈఓ వాణి, కౌతాళం సహకార సంఘం సొసైటీలో చైర్మన్ వెంకటపతిరాజుతో పాటు ఆయా పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు.

పెద్దకడుబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరుతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయ, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గీతాప్రియదర్శిని, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నిరంజన్ రెడ్డి స్వాతంత్ర సమరయోధులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు.

నందవరం: నందవరం మండలంలో పంద్రాగాస్టు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నందవరం సహకార సంఘంలో అధ్యక్షుడు దర్మాపురం గోపాల్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు, జెడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ పుష్పావతి, మండల పార్టీ కన్వీనర్ కాశీంవలీ, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముగతి లక్ష్మీదేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కేశవ, పూలచింతలో సర్పంచ్ అక్కామాంబ బండేగురుస్వామి, సోమలగూడురులో వెంకట్రామిరెడ్డి, చంద్ర, రామలింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగలదిన్నెలో జబ్బార్, ఈరన్న, వహబ్, సలీం, నదీకైరవాడిలో కురవ వీరేష్, నందవరంలో బీజేపీ నాయకులు గురాజారావు, జగ్గాపురంలో గట్టాల రంగన్న, నరసింహులు, మాజీ ఎంపీటీసీ చిన్న ఈరన్న, అలాగే మండలంలో ఆయా గ్రామాల్లో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: గోనెగండ్ల మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 78 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పూర్తి చేసుకొని 79వ స్వాతంత్ర దినోత్సవంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ నసూరుద్దీన్, పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, ఈవో సతీష్ కుమార్, తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ రాజేశ్వరి, పోలీస్‌స్టేషన్ దగ్గర సీఐ విజయభాస్కర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రంగారవళి , పాఠశాల వద్ద ఆయా ప్రధానోపాధ్యాయులు నాగ భూషణం, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ షాహిన్ పర్విన్, కస్తూర్బా పాఠశాలలో ఎస్‌వో విద్యావతి, గాజులదిన్నె ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఏఈ ఆలీ, వ్యవసాయశాఖ కార్యాలయం దగ్గర ఏవో హేమలత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరెడ్డి, గోనెగండ్ల సహకార సంఘం కార్యాలయం దగ్గర అధ్యక్షుడు రామాంజినేయులు, హెచ్ కైరవాడి సహకార సంఘం కార్యాలయం దగ్గర అధ్యక్షుడు తిమ్మారెడ్డి, సిబ్బంది జెండాను ఎగురవేశారు. మండంలంలోని ఆయాగ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులు, పాఠశాలల దగ్గర ప్రధానోపాధ్యాయులు, జెండాను ఆవిష్కరించారు.

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య దిన వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ శేషఫణి, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సందీప్, ఏవో కార్యాలయంలో ఏడీఏ మహ్మద్‌ఖాద్రి, ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఏపీవో విజయమోహన్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట సీఐ మధుసుదన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం లో డీఈ విద్యాసాగర్‌రావు, ఎన్జీవోస్ కార్యాలయంలో ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు ఈరన్న, శ్రీనివాసులు, కడిమెట్ల సొసైటీలో సొసైటీ అధ్యక్షులు విరుపాక్షిరెడ్డి, బనవాసి జవహర్ నవోదయ విద్యాలయం ముందు విద్యాలయం ప్రిన్సిపల్ పద్మావతి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖాశింవలి, వీరేష్‌యాదవ్‌లు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు పట్టణంలో 79వ సాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కోర్టు అవరణంలో జిల్లా పోక్సో జడ్జి ఈ. రాజేంద్రబాబు, పట్టణ పోలీసు స్టేషన్‌లో సీ ఐ శ్రీనివాసులు, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రర్ శ్రీనివాసులు, ప్రభుత్వహాస్పిటల్‌లో డా. సుధా అయ్యంగార్, విద్యుత్ కార్యాలయంలో డీ. ఈ నాగేంద్ర ప్రసాద్, రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీ ఐ మధుసుదన్‌రావు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సీ ఐ రమేష్ రెడ్డి, జాతీయ జెండాను ఎగుర వేశారు

కోసిగి: మండల కేంద్రమైన కోసిగితో పాటు అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోనూ 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కోసిగి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ మంజునాథ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ హనుమంతరెడ్డి, ఆర్లబండ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ అయ్యన్న మేజర్ పంచాయతీ కార్యాలయ ంలో సర్పంచ్ అయ్యమ్మ, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్లు, టీడీపీ జిల్లా ఉపాధ్య క్షులు ముత్తురెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఎస్‌బీఐ బ్యాంకులో మేనేజర్ మహేంద్ర నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు వక్రాణి వెంకటేశ్, తోవి రామకృష్ణ, జ్ఞానేష్, చింతలగేని నర్సారెడ్డి, రణతిక్కన్న, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.


ఆర్లబండ సహకార సంఘంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న చైర్మన్


నందవరంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మండల సహకార సంఘం అధ్యక్షుడు


గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ నసూరుద్దీన్


జవహర్ నవోదయ విద్యాలయంలో నృత్యం చేస్తున్న చిన్నారి


జెండాను ఎగురవేస్తున్న జిల్లా పోక్సో న్యాయాధికారి రాజేంద్రబాబు

రజత గజవాహనంపై ప్రహ్లాదరాయలు


గజవాహనంపై విహరిస్తున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు రజత గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం శ్రావణమాస సప్తమిని పురస్కరించుకుని శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జయధ్వనులతో మఠం ప్రాంగాణం మార్మోగింది.

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో మంత్రాలయం సందడిగా మారింది. శుక్రవారం శ్రావణమాస సప్తమి కావటంతో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, మహరాష్ట్ర తమిళనాడు నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. భక్తులు మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆశీస్సులు పొందారు.

శ్రీమఠంకు రూ. లక్ష విరాళం : శ్రీమఠానికి బెంగళూరుకు చెందిన ఎం. మంజునాథ్ అనేభక్తుడు రూ. లక్ష దినైక సంపూర్ణ సేవకు విరాళం ఇచ్చినట్లు మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జ్యోషి, సురేష్‌కోణాపూర్, శ్రీపతిఆచార్ లు తెలిపారు. దాత కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు శ్రీరాఘవేంద్ర స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల,పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.

'సగర' విద్యార్థులకు బహుమతులు

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సగర విద్యార్థులకు ప్రతిభ ప్రోత్సాహక బహుమతులు సగర సంఘం ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీరామస్వామి దేవాలయంలో ప్రధాన కార్యదర్శి బాలాజీ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు వీరెంద్ర, గౌరవ అధ్యక్షుడు ఏ పీ వీరన్నలు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరంలానే పదవ తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థులకు ప్రోత్సహకరంగా పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బహుమతులకు ప్రధానానికి సహకరించిన పరమేష్‌ను సత్కరించారు, కార్యక్రమంలో టీచర్ రామన్న, ఉపాధ్యక్షుడు హరి, ట్రెజరర్ మహేష్, ఎల్లప్ప, చరణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేస్తున్న సగర సంఘం సభ్యులు ఏ పీ వీరన్న, వీరేంద్ర, బాలాజీ

హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం

● ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు ● హర్షం వ్యక్తం చేసిన మహిళలు


మహిళా ప్రయాణికురాలికి జీరో టికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే


ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

ఎమ్మిగనూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగాణంలో స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. అలాగే బస్సులో ఎక్కిన మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ అందజేశారు ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని స్వాతంత్ర దినోత్సవం రోజునుంచి కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచైన ఎక్కడకైనా ప్రయాణించోచ్చన్నారు. ఎమ్మిగనూరు నుంచి వైజాక్, తిరుపతి, విజయవాడ, కడపతో పాటు రాష్ట్రంలో అన్నిప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఒక మహిళలకే కాదని ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచితప్రయాణాన్ని కల్పిస్తున్నామన్నారు. ఉన్న ఆర్టీసీ బస్సుల్లో 74శాతం బస్సులు మహిళలకు ఉచితప్రయాణానికి కేటాయించామన్నారు. స్త్రీశక్తి పథకానికి రూ. 1900 కోట్లు ప్రభుత్వంపై భారం పడినప్పటికి మహిళలకు ఇచ్చిన హామీమేరకు అమలు చేస్తున్నామన్నారు. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ ఆర్డీనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించిన సీఎం చంద్రబాబు, డిప్యూ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మహిళల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం బస్సులో మహిళలతో కలిసి ఎమ్మెల్యే మండలపరిధిలోని బనవాసి ఫారం వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లయ్య, బీజేపీ నాయకులు నరసింహులు, వెంకటేష్, కౌన్సిలర్లు రామదాసు గౌడ్, సరోజమ్మ, స్వాతి, నాయకులు కొండయ్య చౌదరి, కమ్మ మహేంద్ర బాబు, రామకృష్ణ నాయుడు, ముల్లా కలీముల్లా, రంగస్వామి గౌడ్, బుగిడే నాగరాజు, జహంగీర్ పాల్గొన్నారు.

మంత్రాలయం: కూటమి ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మంత్రాలయం ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండులో కర్నూలు ఆర్టీసీ ఏఈ రామకృష్ణ, గ్యారేజీ ఇన్‌చార్జి రామాంజనేయులు, ఎమ్మిగనూరు గ్యారేజీ ఇన్‌చార్జి బాలాంజనేయులు, కర్నూలు డీపీవో భాస్కర్ ఆధ్వర్యంలో రెండు బస్సులకు పూజలు చేసి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం కోసం స్త్రీశక్తి పథకం ప్రారంభించామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన బస్సుల్లో ఉచితంగా రాష్ట్రమంతటా ప్రయాణించవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ జగన్ మాయమాటలు నమ్మి మోసపోయామనీ, ఆయన అండమాన్ నికోబార్ దీవులకు వెళ్లడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి లక్ష్మన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆకేపోగు ప్రభాకర్, స్టోర్ ఇన్‌చార్జి క్రిష్ణమూర్తి, నాగరాజు, కంట్రోలర్ భాస్కర్, మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, టిప్పుసుల్తాన్, వరదరాజులు, నరసింహ, ముత్తురెడ్డి, రామిరెడ్డి, లచ్చుమయ్య, చావిడి వెంకటేష్, డీసీ తిమ్మప్ప, చాపల నగేష్, పెద్ద ఎత్తున నాలుగు మండలాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాన్ని కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు. బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించటం వల్ల ఎంతో మంది ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ధరలు పెరిగిపోతున్న తరుణంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించటంతో మాలాంటి వారికి ఎంతో మేలు జరుగుతుంది.

\- సరోజమ్మ, ఎమ్మిగనూరు

సంతోషంగా ఉంది



ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించటం ఎంతో ఆనందంగా, సంతోషంగా ఉంది. ఇది మా లాంటి పేద మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేయటం సంతోషం.

\- నరసమ్మ, ఎమ్మిగనూరు